క్లుప్తంగా

సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం

జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత



చెక్కును పంపిణీ చేస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జెడ్పీ క్యాంప్ కార్యాలయంలో పలు గ్రామాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు వెంకట్‌గౌడ్, సర్పంచ్‌లు నర్సయ్య, నాగభూషణం, ఆత్మకమిటీ డైరెక్టర్ భిక్షపతి, దండుపల్లి ఉప సర్పంచ్ మహేందర్‌గౌడ్, రతన్‌లాల్, సుధాకర్, నరేందర్‌గౌడ్, రాజు, సాయిరాంగౌడ్, సత్యనారాయణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనుల పరిశీలన



పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ స్వప్న

టేక్మాల్(మెదక్): మండల కేంద్రం టేక్మాల్‌లో మంగళవారం జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఎంపీపీ స్వప్నరవి పరిశీలించారు. అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ ప్రత్యేక నిధులు రూ.20 లక్షలతో పలు కాలనీల్లో ఎంపీపీ స్వప్న పనులు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు సలీమ్, నాయకులు సలావుద్దీన్, గోవింద చారి, మహమ్మద్ సజ్జద్, అన్వరి బేగం తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు నిధులు మంజూరు



మంజూరు పత్రాలు అందజేస్తున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిర్వహించేందుకు జెడ్పీ నిధులు మంజూరైనట్లు జెడ్పీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్ తెలిపారు. దొంతి, బిజ్లిపూర్ గ్రామాల్లో అండర్ గ్రౌండ్ మురికికాల్వల నిర్మాణానికి రూ.10 లక్షలు, కొత్తపేటలో సీసీ రోడ్డుకు రెండున్నర లక్షలు, శివ్వంపేట ఉన్నత పాఠశాలలో శానిటేషన్ పనుల నిర్వహణకు రెండున్నర లక్షలు మంజూరు అయినట్లు చెప్పారు. అందుకు సంబంధించి మంజూరు పత్రాలు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు మంగళవారం అందజేశారు.

మహాసభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

శివ్వంపేట(నర్సాపూర్): ఎమ్మార్పీఎస్, అనుబంధ మహాసభలను విజయవంతం చేయాలని ఎమ్మార్పీస్ నాయకులు మాసాయిపేట యాదగిరి, చెట్లపల్లి యాదగిరి అన్నారు. మంగళవారం శివ్వంపేటలో వారు మాట్లాడుతూ.. ఈ నెల 8న తూప్రాన్‌లోని లక్ష్మీనర్సింహ ఫంక్షన్ హాల్‌లో జరుగు సమావేశానికి మాదిగలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

డీలర్ల సమ్మెతో మూతపడ్డ రేషన్ షాపులు



అల్లాదుర్గంలో మూతపడ్డ రేషన్ షాపు

అల్లాదుర్గం(మెదక్): డీలర్ల సమస్యల సాధన కోసం సమ్మె చేపట్టడంతో అల్లాదుర్గం మండలంలో మూడు రోజులుగా రేషన్ షాపులు మూతపడ్డాయి. దీంతో నిరుపేదలు బియ్యం కోసం షాపుల వద్దకు వెళ్లడంతో మూతపడటంతో తిరిగి వెళ్లిపోతున్నారు. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని మండల డీలర్ల సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ చెప్పారు.

పరామర్శ

చేగుంట(తూప్రాన్): అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ ఎమ్మెల్యే వాసురెడ్డిని పొలంపల్లిలో మంగళవారం కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇన్‌చార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి పరామర్శించారు. వడ్లనవీన్, స్టాలిన్, కొండి శ్రీను, పకీర్‌నాయక్, శ్రీను, బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తండాకు తాగునీటి ఇక్కట్లు

అవస్థలు పడుతున్న గిరిజనులు



సంగాయిపేట తండాలోని పొలంలో తాగునీటిని తెచ్చుకుంటున్న గిరిజనులు

కొల్చారం (నర్సాపూర్): మండల పరిధిలోని సంగాయిపేట గ్రామ పంచాయతీ గిరిజన తండాలో వారం రోజుల నుంచి గిరిజనులు తాగునీటి కోసం తంటాలు పడుతున్నారు. తండాలో రక్షిత మంచి నీటి ట్యాంక్ ఉన్నప్పటికీ నెల రోజుల నుంచి మిషన్ భగీరథ నీరు సరఫరా కాకపోవడం, సింగిల్ ఫేస్ మోటార్‌తోనే తమ నీటి అవసరాలను ఇక్కడి తండావాసులు తీర్చుకుంటూ వస్తున్నారు. ఉన్న ఒక్క సింగిల్ ఫేస్ మోటర్ తరచూ కాలిపోతుండడం కష్టాలు మరింత తలెత్తాయి. నాలుగు రోజుల క్రితం సింగిల్ ఫేస్ మోటార్ స్టార్టర్ సైతం కాలిపోయింది. దీంతో చిన్నా.. పెద్ద తాగునీటి కోసం సమీప వ్యవసాయ పొలాల్లోని బోర్ల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి అక్కడ నెలకొంది. ప్రస్తుతం వ్యవసాయ బోర్లు కలిగిన రైతులు వరి కోతలు అయిపోవడంతో బోర్లు నడిపించకపోవడంతో వారిని బతిమిలాడి పొలాల్లో తాగునీటి అవసరాలు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ అధికారుల దృష్టికి తీసుకెళ్తే మరమ్మతులు చేపట్టేందుకు సమయం పట్టదా అంటూ... సమాధానం ఇస్తున్నారని వాపోయారు. అలాగే ఈ విషయాన్ని గ్రామ పంచాయతీ కారోబార్ విఠల్ దృష్టికి తీసుకెళ్లగా.. భగీరథ పైప్‌లైన్ జామ్ కావడంతో ట్యాంకు నీరు సరఫరా కావడం లేదని, పాడైన సింగిల్ ఫేస్ మోటార్‌కు కొత్త స్టార్టర్ తీసుకొచ్చి బిగించి, నీటిని పునరుద్ధరిస్తామని తెలిపారన్నారు.

ఇబ్బందులు లేకుండా సేవలందించాలి

పాపన్నపేట సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ చందనారెడ్డి



మాట్లాడుతున్న ఎంపీపీ చందనారెడ్డి

పాపన్నపేట(మెదక్): ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు తమ విధులు నిర్వర్తించాలని ఎంపీపీ చందనారెడ్డి అన్నారు. మంగళవారం పాపన్నపేట మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యుత్, ఇతర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రశ్నిస్తేనే సమస్యలు పరిష్కరిస్తామనే ధోరణి మానుకోవాలన్నారు. అలసత్వం లేకుండా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. కంటి వెలుగులో కంటి ఆపరేషన్ అవసరమయ్యే వారికి వైద్య అధికారులు సరైన సలహాలు ఇవ్వడం లేదని వాపోయారు. ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య పెంచాలన్నారు. ఇటీవల ఈదురు గాలులకు గ్రామాల్లో విద్యుత్ సమస్యలు ఏర్పాడ్డాయని, వాటిని త్వరగా పరిష్కరించాలని తెలిపారు. అంతకు ముందు అధికారులు తమ ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ జగదీశ్వరాచారి, తహసీల్దార్ గంగా ప్రసాద్, వైస్ ఎంపీపీ విష్ణువర్ధన్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండలాధ్యక్షుడు జగన్, ఎంపీఓ లక్ష్మీకాంతారెడ్డి, కోఆప్షన్ సభ్యుడు గౌస్, సర్పంచ్‌లు బాపురెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, లింగారెడ్డి, ఎంపీటీసీలు రమేశ్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొసీడింగ్ అందజేత



ప్రొసీడింగ్ అందిస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

నిజాంపేట(మెదక్): మండలంలోని నస్కల్ గ్రామానికి చెందిన గొల్ల కురుమ సంఘం సభ్యులకు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి స్వగృహంలో భవనం ఏర్పాటుకు ప్రొసీడింగ్ అందజేశారు. ఈ మేరకు నస్కల్ గ్రామానికి చెందిన గొల్ల కురుమ సంఘం సభ్యులు సంఘ భవన నిర్మాణానికి ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేయగా వారికి రూ.5లక్షల ప్రొసీడింగ్ అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, చల్మెడ ఎంపీటీసీ బాల్‌రెడ్డి, గొల్ల కురుమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్, జగదాంబదేవి విగ్రహాల ఊరేగింపు



విగ్రహాలను ఊరేగిస్తున్న గిరిజనులు

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని కొత్తచెరువుతండా పంచాయతీ మొండితండాలో నూతనంగా నిర్మించిన సంత్ సేవాలాల్ మహారాజ్, జగదాంబమాత విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా మంగళవారం దేవతామూర్తుల విగ్రహాలను తండావాసులు భారీ ఊరేగించారు. కార్యక్రమంలో సర్పంచ్ పద్మదూద్యనాయక్, తండావాసులు సంద్యానాయక్, ధన్‌సింగ్‌నాయక్, హరిసింగ్‌నాయక్, కిషన్, దూద్య, లోక్య యువకులు పాల్గొన్నారు.

72 రోజులకు చేరిన దీక్షలు

రామాయంపేట(మెదక్): రెవెన్యూ డివిజన్ సాధన కోసం పట్టణంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు మంగళవారం నాటికి 72 రోజులకు చేరుకున్నాయి. దీక్షలో మున్నూరు కాపు సంఘం సభ్యులు కూర్చున్నారు. ప్రభుత్వం రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించే వరకు దీక్షలు విరమించమని అన్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి



నర్సాపూర్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్సాపూర్: పట్టణంలో ప్రభుత్వ భూములను ఆక్రమణల నుంచి కాపాడాలని, చెరువుల నుంచి మట్టి అక్రమ రవాణాను అదుపు చేయాలని టీపీసీసీ డెలిగేట్ ఆంజనేయులుగౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు మంగళవారం తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పట్టణంలోని పలు సర్వే నంబర్లలో ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమిస్తూ అమ్ముకుంటున్నారని ఆరోపించారు. అసైన్డ్ భూములను పేదల నుంచి కొందరు అధికార పార్టీ నాయకులు కొనుగోలు చేస్తూ వ్యాపార సంస్థలు ఏర్పాటు చేస్తున్నా.. ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో పాటు అధికారులు స్పందించకపోవడం విచారకరమని అన్నారు. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములను కాపాడాలని తమ పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు వినతిపత్రాలు రెవెన్యూ అధికారులకు అందజేసినా... సకాలంలో స్పందించడం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రభుత్వ అసైన్డ్ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు. మట్టి మాఫియా చెరువులు, కుంటల నుంచి అక్రమంగా మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తున్నా.. ఏ శాఖ అధికారులు అడ్డుకోవడం లేదని ఆరోపించారు. ఆయన వెంట బ్లాక్ పార్టీ అధ్యక్షుడు రిజ్వాన్, మండలాధ్యక్షుడు మల్లేశ్ ఇతర నాయకులు ఆంజనేయులుగౌడ్, శ్రీశైలంయాదవ్, మల్లేశ్‌యాదవ్ ఉన్నారు.

కాద్లూర్ సమస్యలపై అధికారుల ఆరా



నీటి సమస్యను పరిశీలిస్తున్న అధికారులు

టేక్మాల్(మెదక్): అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ ఆదేశాలతో మండలంలోని కాద్లూర్‌లో నెలకొన్న మౌలిక సమస్యలపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. రైతు దినోత్సవం సందనర్భంగా ఎమ్మెల్యే కాద్లూర్ గ్రామానికి వచ్చిన సందర్భంలో గ్రామస్తులు గ్రామ సమస్యపై వినతిపత్రం అందించారు. సమస్యలపై ఆరా తీసేందుకు మంగళవారం ఎంపీఓ రియాజొద్దీన్ ఆధ్వర్యంలో పలు గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో ఇంటింట తిరుగుతూ పలు సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎంపీఓ మాట్లాడుతూ.. గ్రామంలోని పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఎస్సీ కాలనీలో బోరు వేయిస్తున్నామని, నూతనంగా ట్యాంక్ నిర్మాణం చేపట్టేందుకు స్థలాన్ని పరిశీలించామని తెలిపారు. ఇందులో సర్పంచ్ యాదయ్య, కార్యదర్శులు కీర్తి, అజ్మీర్‌మియా, ప్రవీణ్, అశోక్, పోచయ్య తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

పశుగ్రాసం అందజేత



శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని దొంతి వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నున్న గోశాలకు దాత పశుగ్రాసం అందజేశారు. ఉసిరికపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు సిలువేరు ఆంజనేయులు గోశాలకు పశుగ్రాసం అందజేశాడు. మంగళవారం ట్రాక్టర్ లోడుతో తీసుకొచ్చిన ఎండు పశుగ్రాసం గోశాల నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్, సర్పంచ్ బాబురావు, బీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి వీరేశ్ తదితరులు ఉన్నారు.

సమాచారం ఇవ్వడం లేదని ఆగ్రహం



సరోజన, ఎంపీపీ, రేగోడ్

రేగోడ్(మెదక్): ప్రభుత్వ పథకాల ప్రారంభం, సమావేశాల ఏర్పాటు సమయంలో తనకు సరిగ్గా సమాచారం ఇవ్వడం లేదని ఎంపీపీ సరోజన సాయిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీఓ తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ.. ఏ సమావేశాలు నిర్వహించినా తనకు ఒక్కోసారి కార్యాలయ సిబ్బందితో ఆలస్యంగా సమాచారం ఇస్తూ ఒక్కోమారు చెప్పడం లేదన్నారు. ఎంపీడీఓతో పాటు ఎంపీఓ కూడా విధులకు ఎప్పుడు వస్తారో ఎప్పుడు వెళ్తారో తెలియడం లేదన్నారు. ఈ విషయమై ఎంపీడీఓ సీతారావమ్మను వివరణ కోరగా.. ఎంపీపీకి సమాచారం లేకుండా ఏ కార్యక్రమం నిర్వహించడం లేదని తెలిపారు. తాను సక్రమంగానే విధులకు వస్తున్నానని, ఎంపీఓ ఆరోగ్యం బాగా లేక సెలవు కోసం ఉన్నతాధికారులను సంప్రదించారని తెలిపారు.

సాగునీటి దినోత్సవంలో పాల్గొనాలి

మనోహరాబాద్(తూప్రాన్): నేడు గజ్వేల్ మహతి ఆడిటోరియంలో జరిగే సాగునీటి దినోత్సవ వేడుకల్లో రైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని మండల ఇరిగేషన్ ఏఈ అనూరాధ కోరారు.

కొనుగోలు కేంద్రం పరిశీలన



చిలప్‌చెడ్(నర్సాపూర్): ఓ వైపు వడ్ల కొనుగోలు సక్రమంగా జరగక రైతులు ఇబ్బందులకు గురవుతుంటే, మరో వైపు దశాబ్ది ఉత్సవాల పేరుతో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేస్తుందని మండల బీజేపీ నాయకులు ఆరోపించారు. మంగళవారం మండల బీజేపీ నాయకులు ఆయా గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షుడు దశరథ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్‌గౌడ్ రైతులతో మాట్లాడి అక్కడి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు నగేశ్‌యాదవ్, సంతోష్, వెంకటేశం, సత్యం, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కళాశాలలో చేరండి

రామాయంపేట(మెదక్): విద్యార్థుల కోసం లెక్చరర్లు గ్రామాల బాట పట్టారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలో చేరాలని రామాయంపేట, నిజాంపేట మండలాల పరిధిలోని గ్రామాల్లో లెక్చరర్లు పర్యటించి విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకు విన్నవించారు. లెక్చరర్లు మల్లేశం, ఆంజనేయులు, సురేందర్‌రెడ్డి, యాదగిరి, నర్సింలుగౌడ్, శ్రీనివాసచారి, స్వామి, బాలాగౌడ్ ఉన్నారు.

వరసిద్ధి వినాయక ఆలయ ఉత్సవాలు ప్రారంభం

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని వరసిద్ధి వినాయక ఆలయ ధ్వజస్తంభ యంత్ర ప్రతిష్ఠ ఉత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. వేదపండితుల ఆధ్వర్యంలో గణపతిపూజ, రుత్విక్ వర్ణనం, అఖండ దీపారాధన, క్షేత్రపాలకయోగిని, నవగ్రహపూజలు నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, రవీందర్, యాదగిరి, నర్సింలు తదితరులున్నారు.

కార్యకర్తలు ఐకమత్యంగా ఉండాలి



రామాయంపేట(మెదక్): ఎన్నికలు సమీపిస్తుండటంతో పార్టీ కార్యకర్తలంతా ఏకతాటిపై ఐకమత్యంగా నిలిచి పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలని నార్సింగి ఎంపీపీ సబిత సూచించారు. మంగళవారం నార్సింగి పట్టణానికి చెందిన పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షుడిగా జమీర్ ఖురేషీ, ఎస్సీ కమిటీ అధ్యక్షుడిగా రాజు, బీసీ కమిటీ అధ్యక్షుడిగా గణేశ్, రైతు కమిటీ అధ్యక్షుడిగా శ్రీనివాస్‌ను ఎన్నుకున్నారు. మహిళా కమిటీ అధ్యక్షురాలుగా సుకన్య, యూత్ కమిటీ అధ్యక్షుడిగా సుధీర్‌గౌడ్, బూత్ కమిటీల అధ్యక్షులను నియమించారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు బాబు, గ్రామ శాఖ అధ్యక్షుడు విష్ణు, మండల రైతుబంధు అధ్యక్షుడు లింగారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శంకర్‌గౌడ్, మాజీ చైర్మన్ తౌర్యానాయక్, టెలికాం బోర్డు మాజీ సభ్యుడు రాజేశ్, ఎంపీటీసీ సత్యనారాయణ, శ్రీపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించండి



రామాయంపేట(మెదక్): భీంరావుపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న టీచర్లు, గ్రామస్తులు



చేగుంట(తూప్రాన్): పొలంపల్లిలో..



చిలప్‌చెడ్‌లో..

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలోని భీంరావుపల్లి గ్రామంలో మంగళవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామంలో తిరిగారు. గ్రామంలోని విద్యార్థులను వారి తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాలని పాఠశాల హెచ్‌ఎం శైలజ, వార్డు సభ్యుడు బోయిని భూషణం సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్, గ్రామ నాయకులు హరిదాస్, లింగం, తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): మండలంలోని పొలంపల్లి గ్రామంలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు చదువు చెప్పించాలని సూచనలు చేశారు. ఉచిత పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, యూనిఫాంను అందించి ప్రభుత్వ పాఠశాలల్లో చదువులు నేర్పుతున్నట్లు నినాదాలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల, ఉపాధ్యాయురాలు సుమలత, ఉపసర్పంచ్ రమేశ్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో మండల నోడల్ అధికారి, హెచ్‌ఎం విఠల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో గ్రామంలో విద్యార్థులతో ప్రైవేట్ పాఠశాల వద్దని, ప్రభుత్వ పాఠశాల ముద్దు అనే నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అరుణ, బాల్‌లక్ష్మి, వినోద్, గ్రామ కార్యదర్శి నర్సింలు, ఏఈఓ కావేరి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని సదాశివపల్లిలో ఉపాధ్యాయులు నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో హెచ్‌ఎం యాదగిరి, ఉపాధ్యాయుడు రాములుశర్మ, సర్పంచ్ శోభ, వీరయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

మొక్కుబడిగా బడిబాట

- గ్రామాల్లో కనిపించని టీచర్లు
- రోడ్లపై బాటిళ్లు సేకరిస్తున్న చిన్నారులు



అల్లాదుర్గంలో రోడ్లపై బాటిళ్లు తీసుకెళ్తున్న చిన్నారులు

అల్లాదుర్గం(మెదక్): ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు, ప్రభుత్వం విద్యాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించేందుకు బడిబాట కార్యక్రమం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న టీచర్లు అందరు పాల్గొనాల్సి ఉండగా.. కొందరు టీచర్లు మొక్కుబడిగా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఒక్కరిద్దరు ఉపాధ్యాయులు షిప్టు పద్ధతిలో పాల్గొంటున్నారు. సింగిల్ టీచర్లు ఉన్న పాఠశాలలో వారు గ్రామాలకు రావడం లేదనే ఆరోపణలున్నాయి. ఒక్కరోజు వచ్చి నాలుగైదు ఫొటోలు తీసుకొని విద్యాధికారుల గ్రూపులో రోజు ఒకటి పోస్టు చేస్తున్న ఉపాధ్యాయులు లేకపోలేదు.

- అల్లాదుర్గం మండలంలో బడిబాట మొక్కుబడిగా నిర్వహిస్తున్నారనే విమర్శలున్నాయి. ప్రతీ గ్రామంలో బడిబాట నిర్వహించి, బడిఈడు పిల్లలను బడిలో చేర్పించేందుకు కృషి చేయాలని జిల్లా విద్యాధికారి ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 3 నుంచి ప్రతీ ఇంటికి వెళ్లాలని బడిబాట విజయవంతం చేయాలని జిల్లా అధికారులు చెబుతున్న గ్రామాల్లో బడిబాట కనిపించడం లేదు.
- ఉదయం 7 నుంచి 11 వరకు గ్రామాల్లో తిరుగుతూ బడిబాటలో విద్యార్థులను బడిలో చేర్పించేలా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాల్సి ఉంది. అల్లాదుర్గంలో బడిఈడు పిల్లలు నడిరోడ్డుపై బాటిళ్లను సేకరిస్తున్న బడిబాటలోని టీచర్లకు వీరు కనిపించడం లేదు.
- గ్రామాల్లో సహితం టీచర్లు బడిబాటను పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి. కొందరు టీచర్లు మొక్కుబడిగా వచ్చి ఫొటోలు దిగి బాడిబాట నిర్వహించినట్లు అధికారులనే తప్పుదారి పట్టిస్తున్నారు.

చెరువు పండగను విజయవంతం చేయాలి



కౌడిపల్లి(నర్సాపూర్): మాట్లాడుతున్న డీఈఓ రాధాకిషన్



పెద్దశంకరంపేట(మెదక్): మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాస్

అల్లాదుర్గం(మెదక్): ఈ నెల 8న నిర్వహించే తెలంగాణ చెరువుల పండగను విజయవంతం చేయాలని ఎంపీడీఓ శంకర్ కోరారు. మంగళవారం అల్లాదుర్గం ఐకేపీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి కరుణ, తహసీల్దార్ తులసీరాం, ఎంపీఓ సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న నిర్వహించనున్న చెరువుల పండగను విజయవంతం చేయాలని డీఈఓ, మండల ప్రత్యేకాధికారి రాధాకిషన్ అన్నారు. మంగళవారం కౌడిపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాలపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఐడీ డిప్యూటీ ఈఈ జగన్నాథం, డిప్యూటీ తహసీల్దార్ తారాబాయ్, ఎస్ఐ శివప్రసాద్‌రెడ్డి, ఎంపీఓ కలీముల్ల, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

నర్సాపూర్: దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న చేపట్టనున్న చెరువుల పండగ నిర్వహించేందుకు మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ మంగళవారం పలువురు అధికారులతో కలిసి రాయరావు చెరువు వద్ద పరిశీలించారు. కార్యక్రమంలో సాగునీటి పారుదల శాఖ, విద్యుత్ శాఖ తదితర శాఖల అధికారులు, ప్యాక్స్ చైర్మన్ రాజుయాదవ్, మున్సిపల్ వైస్ చైర్మన్ నయిమోద్దీన్, ఎస్ఐ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మండల ప్రత్యేకాధికారి సాయిబాబా, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ఎంపీపీ హరికృష్ణ, మండల ప్రత్యేక అధికారి నర్సయ్య, ఎంపీఓ తిరుపతిరెడ్డి, తదితరులు ఉన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ప్రత్యేక అధికారి విజయ్ శేఖర్‌రెడ్డి, మత్స్య సహకార సంఘం చైర్మన్‌లు, గ్రామ కార్యదర్శులు, ఇరిగేషన్ డీఈ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్, ఏఓ లక్ష్మీప్రసన్నకుమార్, ఎంపీఓ గిరిధర్‌రెడ్డి పాల్గొన్నారు.

తూప్రాన్: పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మండల ప్రత్యేకాధికారి, జేడీ సీఈఓ వెంకటశైలేశ్, ఎంపీడీఓ అరుంధతి, ఎంపీఓ రమేశ్ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి, మండల ప్రత్యేక అధికారి ఖాసిం, ఎంపీడీఓ శశిప్రభ, తహసీల్దార్ ముసాదిక్, ఎంపీఓ కృష్ణమోహన్, ఏపీఓ శ్యామ్, ఏపీఎం ప్రేమలత, ఏఈఓ భూపాల్, నీటిపారుదల శాఖ ఏఈ విక్రమ్, జూనియర్, టెక్నికల్ అసిస్టెంట్లు సురేశ్, విఠల్, హన్మండ్లు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, ఎంపీఓ లక్ష్మీనర్సయ్య, ఏపీఎం పెంటాగౌడ్, నాయకులు, కార్యదర్శి రూప తదితరులున్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలోని ఎంపీపీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ కార్యదర్శులు, ఐకేపీ, ఈజీఎస్ సిబ్బందితో ఈ నెల 8న చేపట్టనున్న దశాబ్ది ఉత్సవాలపై సమీక్ష నిర్వహించారు. మండలంలోని 27 గ్రామ పంచాయతీల్లోని చెరువుల వద్ద అమ్మవారికి బోనాలు సమర్పించడం, బతుకమ్మ ఆడడం, ముగ్గులు వేయడంతో పాటు భోజనాలు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ రఫిఖ్ ఉన్నీసా సూచించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ డీఈ రోహిణి, ఎంపీఓ విఠల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శివ్వంపేట(నర్సాపూర్): మాట్లాడుతున్న ఎంపీపీ హరికృష్ణ



నర్సాపూర్: స్థలాన్ని పరిశీలిస్తున్న కమిషనర్, ఆయా శాఖల అధికారులు